

భవన నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు

నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో నూతన నగర నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని మేయర్ స్రవంతి జయవర్ధన్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. మేయర్ మాట్లాడుతూ సుమారు రూ.68 లక్షల నిధులతో నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాల కోసం రికార్డు రూము, క్యాంటీన్‌లతో పాటు అదనపు గదులను కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణంలో సూచించిన నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయం లోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శేషగిరిరావు, డి.ఈ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలకు పెద్దన్న 'జక్కా'..!

- అణగారిన వర్గాల కోసం
-ఉద్యమ రూపకల్పనలో ప్రత్యేకత..
-ఏడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానం
-నేడు ఏడో వర్ధంతి

పేద ప్రజలకు పెద్దన్న...కార్మిక... కర్షక.. కష్టజీవుల ప్రియనేత...కమ్యూనిస్టు యోధుడు.. నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో మరువలేని మహా నాయకుడు.. ఏడు దశాబ్దాలు అలుపెరగని పోరాట ధీరుడు...పేద ప్రజల ఆశాజ్యోతి.. కార్మిక, కర్షక, కష్టజీవులకు కొండంత అండ...బడుగు, బలహీన వర్గాలకు ఆపద్భాంధవుడు..ఉద్యమాల కొలశిల్పి... రాజకీయ నేతలకు జక్కా వెంకయ్య... పేద ప్రజలు, కార్మికులు, కష్టజీవులకు వెంకన్న అప్పులకు జెవి. సింహపురిలో పేదల ప్రతినిధిగా ఏడు దశాబ్దాలు అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు జక్కా వెంకయ్య. 1930 నవంబర్ 3న దామరమడుగులో జన్మించారు.2018 మే 29న మృత్యువుతో పోరాడుతూ తుది శ్వాస విడిచారు. మన నుంచి దూరమై ఏడేళ్లు గడిచింది. ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడమే ఆయనకు ఇచ్చే నివాళి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య సింహపురి రాజకీయ చరిత్రలో ఒక వేగు చుక్క. భూస్వామ్య రాజకీయాలు, పెత్తందారుల రాజ్యమేలుతోన్న తరుణంలో పేద ప్రజల కోసం తానున్నానంటూ సింహపురి గడ్డపై ఉదయించారు. జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం మండలం, దామరమడుగు గ్రామంలో 1930 నవంబర్ 3న జక్కా రమణయ్య, జక్కా శంకరమ్మ దంపతులకు జన్మించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని హైస్కూల్లో ఎస్ఎస్ఎల్‌సి చదివారు. ఆయన విద్యాభ్యాసం తరువాత 1951 వరకు గ్రామంలో వ్యవసాయం చేశారు. 1948 నుంచి 1951 వరకు ఆనాటి కమ్యూనిస్టుపార్టీ నిషేధంలో ఉన్నందున రహస్య జీవితం గడిపే కమ్యూనిస్టు నాయకులకు దామరమడుగులో తలదాచుకునేవారు. గ్రామంలో జక్కా వెంకయ్య వారికి రక్షణగా ఉండేవారు. 1948లో మద్రాసు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. దామరమడుగు గ్రామంలో జక్కా వెంకయ్యను అరెస్టు చేసి కోవూరు కోర్టులో 15రోజులు రిమాండ్‌లో ఉంచారు. 1951లో భూమికోసం, భుక్తి కోసం తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటల స్ఫూర్తితో డాక్టర్ జెట్టిశేషారెడ్డి ప్రోత్సాహంతో పార్టీ సభ్యులుగా చేరారు. అప్పుడే 1951లోనే దామరమడుగు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ శాఖను ఏర్పాటు చేశారు. 1953లో వ్యవసాయ కూలీలకు ఆరు సవా సేర్లు కూలి కావాలని స్వగ్రామం నుంచి జక్కా పోరాటానికి నాయకత్వం వహించారు. 1956లో కమ్యూనిస్టు పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1955లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో పార్టీ విజయం కోసం జక్కా విస్తృతంగా తిరిగారు. 1957లో దామరమడుగు గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. 1957నుంచి 1964వరకూ దామరమడుగు సర్పంచిగా గ్రామాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. 1963నుంచి దేశంలోని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన భిన్నాభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని సిపిఎం నిర్మాణానికి కృషిచేశారు. 1965లో ఉద్యమలో భాగంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో సంవత్సరం ఐదు నెలలు జైలు జీవితం గడిపారు. 1968లో కమ్యూనిస్టు ఉద్యమంలో తిరిగి భిన్నాభిప్రాయాలు వచ్చినప్పుడు జిల్లాలో సిపిఎంను నిలబెట్టేందుకు ఎనలేని కృషిచేశారు. 1969లో సిపిఎం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1952 నుంచి 1956వరకూ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 1958 నుంచి వ్యవసాయ కార్మిక ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. 1972లోనే అల్లూరు నియోజకవర్గం శాసనసభ్యునిగా పోటీ చేసి కేవలం 504ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1958 నుంచి 1972వరకూ జిల్లాలోని చెరువులోతట్టు బంజరు సాగు దార్ల పోరాటానికి నాయకత్వం వహించారు. జిల్లాలో సుమారు 10వేల ఎకరాలు రైతులకు దక్కేలా చూశారు. 1974లో బంజరు భూముల ఆక్రమణ, వ్యవసాయ కూలీల కూలిరేట్ల కోసం జరిగిన పోరాటానికి జక్కా నాయకత్వం వహించారు. 1974లో మేలో జరిగిన చారిత్రాత్మక రైల్వే సమ్మెను జయప్రదం చేసేందుకు రహస్య జీవితం గడుపుతూ కృషిచేశారు. 1975లో ఎమర్జెన్సీలో సంవత్సరం ఐదునెలలు నెల్లూరు జైలులో ఉన్నారు. మధ్యలో ఒక నెల ముషీరాబాద్ జైల్‌కు తరలించారు. జక్కా జైల్లో ఉన్న సమయంలో రాజకీయ క్లాసులు బోధించారు. సత్యనారాయణరెడ్డి, గౌత్ లచ్చన్న కూడా ఈయన క్లాసులు వినేవారంటే జక్కా వెంకయ్య తెలివితేటలు ఏపాటివో అర్థం చేసుకోవచ్చు. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1978 జిల్లాలో బంజరు భూముల ఆక్రమణ ఉద్యమాన్ని నిర్వహించారు. 1979 మార్చిలో రికార్డుల్లో లేకుండా చేసిన అదనపు భూములను బయటకు వెలికితీయాలనే పోరాటంలో యల్లాయపాళెంలో పోలీసు కాల్పులు జరిగాయి .అందులో గాలంకి తిరుపాలు మృతిచెందారు. 1979మేలో తుపాన్ సందర్భంగా జిల్లాలో అఖిలపక్ష రైతు ఉద్యమంలో కీలక పాత్ర వహించారు. పోరాట ఫలితంగా రైతులకు కొన్ని రాయితీలను ప్రభుత్వం అందించింది. ఉద్యమ సందర్భంగా కావలిలో జరిగిన కాల్పుల్లో గౌరవరం రైతు చింతా శేషారెడ్డి మృతిచెందారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు పార్టీ తరపున ఆర్థిక సాయం అందించారు. 1983 ఎన్నికల్లో కోవూరు అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1984లో జరిగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. .అంతటి యోధుడు, 2018 మే 29న ఆనారోగ్యంతో మృతి చెందారు. ఆయన దూరమై నేటితో ఏడు సంవత్సరాలు గడుస్తోంది. ప్రజల మనస్సులో జక్కా వెంకయ్య చిరకాలం ఉంటారు.

జక్కా వెంకయ్య

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్

క్షయ వ్యాధి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ముమ్మరంగా క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, క్షయ నిర్మూలనకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇన్‌టెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ షుగర్ వ్యాధిగ్రస్తులు, పొగాకు ఉత్పత్తులు వాడేవారు, 60 సంవత్సరాలు వయస్సు పైబడిన వారందరూ, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువ ఉండేవాళ్లు, గత ఐదు సంవత్సరాలలో టిబి వచ్చిన వారికి నిర్ధారణ పరీక్షలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి సుజాత, డిస్టిక్ లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదరవల్లి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, డిస్టిక్ మలేరియా ఆఫీసర్ హుస్సేనమ్మ, కావలి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బ్రిజిత, కందుకూరు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిని పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమైక్యతా యాత్రలు

ప్రజాశక్తి -నెల్లూరు

సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమైక్యత యాత్రలు నాలుగో రోజు కొనసాగాయి. బుధవారం రూరల్ పరిధిలోనే 22 డివిజన్ బీవీ నగర్, 27 డివిజన్ కరెంట్ ఆఫీసు, సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్, 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు, భగత్ సింగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో సమైక్యత యాత్రలు నిర్వహించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కె పెంచల నరసయ్య మాట్లాడారు. మతసామరస్యం వర్ధిల్లాలని, దేశ సమైక్యత కోసం ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు షాహినా బేగం, శంషాద్, ఎన్. మాలకొండయ్య, ఈశ్వరయ్య, తిరుపాలు, ఎస్. కే. జిలాని, ఎస్ ఎం భాష, నారాయణ, కష్ణమూర్తి, తిరుపాలు, ఎస్ వెంకయ్య, కె రవి, షబ్బీర్, శ్రీనివాసులు ఉన్నారు.

పాక్‌ను ఒంటరని చేయాలి

ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను అంతర్జాతీయ వేదికలపై ఒంటరి పాటు చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు పటిష్టమైన చర్యలు కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అన్నారు. సిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి సమైక్యత యాత్రల పేరుతో నగర నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ యాత్రను కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం నగరంలోని పెద్ద బజారు సెంటర్ నుండి సమైక్యత యాత్రలను ప్రారంభించారు. ఈ యాత్రను నగర సిపిఎం సీనియర్ నాయకులు పి. చంద్రా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పెద్ద బజారు సెంటర్ నుండి కోటమిట్ట షాదీ మంజిల్ సెంటర్,జండా వీధి సెంటర్,కుక్కలగుంట సెంటర్, ములుముడి బస్టాండ్ సెంటర్ మీదుగా రంగనాయకులపేట వరకు సమైక్యత యాత్రలు కొనసాగాయి.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర సిపిఎం సీనియర్ నాయకులు పి.చంద్రా రెడ్డి ప్రసంగించారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు,పి సూర్యనారాయణ,నగర కమిటీ సభ్యులు బిపి నరసింహ,కత్తి పద్మ, షేక్ ఫయాజ్,మూలం ప్రసాద్ స్థానిక నాయకులు షేక్ హుమాయున్, గఫార్, జి.సురేష్, షేక్.ఇస్మాయిల్, బాబు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

మాట్లాడతున్న నాయకులు

సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు

సోలార్ విద్యుత్ వినియోగంపై నగర పాలక సంస్థ వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది అవగాహన పెంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సూర్య ఘర్ బిజిలి యోజన' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ విద్యుత్ శాఖ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులతో కలిసి ఉద్యోగులకు అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో విజన్ 2047, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని, కరెంటు బిల్లు తగ్గించుకోడానికి సోలార్ సూర్యఘర్ బిజిలీ యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ విజయన్, ఈ.ఈ శ్రీధర్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో నెల్లూరు నేతల కీలక ప్రసంగాలు

నిధుల సమీకరణలో అగ్రభాగమే ..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

సిఎం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం గత పాలన విధ్వంసం నుంచి వికాసం వైపు పరుగులు పెడుతోందని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. రెండవ రోజు మహానాడులో గత పాలన విధ్వంసం నుంచి వికాసం వైపు అన్న తీర్మానాన్ని ఆమె బలపరుస్తూ తన సందేశాన్ని ఇచ్చారు. కీర్తిశేషులు ఎన్టీఆర్ సినిమాలు చూస్తూ పెరిగామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రేజ్, ఇమేజ్ తో పాటు ఆయన విజన్ అందుకొని తాము ఎంచుకున్న వ్యాపారంగంలో అప్డేట్స్ చేసుకున్నామన్నారు. లోకల్ టు గ్లోబల్ లీడర్‌గా ఉంటూనే మాలాంటి కొత్తవారికి అవకాశం కల్పించడం చిన్న విషయం కాదన్నారు. రాజకీయాన్ని సేవలా భావించే మాలాంటి వారికి ఆయన గౌరవం ఇవ్వడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయ పార్టీకి వారసుడు కావడం అనేది పెద్ద సాహసమని, అలాంటిది కార్యకర్తల మనసు గెలిచిన లీడర్‌గా నారా లోకేష్ తనను తాను నిరూపించుకున్నారని ప్రశంసలు కురిపించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీకి రూ.5 కోట్లు విరాళం ప్రకటించారు. రాష్ట్రంలో భారీగా నెల్లూరు నుంచే నిధులు సమకూర్చారు. పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన చంద్రబాబునాయుడును ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి సన్మానించారు.

'కాకాణి'తో నేతలు ములాఖత్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అక్రమ మైనింగ్ కేసులో నెల్లూరు సెంటర్ జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంఎల్ఎ రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బుధవారం ములాఖత అయ్యారు. పార్టీ విషయాలు, రాజకీయ అంశాల గురించి మాట్లాడినట్లు తెలిసింది. ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎంతో ధైర్యంగా ఉన్నారని తెలిపారు.తాను చేయని తప్పుకు అక్రమ కేసు బనాయించి కూటమి ప్రభుత్వం కాకాణి గోవర్ధన్ రెడ్డిని జైల్లో పెట్టిందని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. జూన్ 4వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెన్నుపోటు దినాన్ని.. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను అర్థమయ్యేలా వివరించి.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.

అన్యాయంగా ఇరికించారు..

మైనింగ్ కేసులో అక్రమంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్యాయంగా అరెస్ట్ చేసి జైలకు పంపారని, మాజీ కావలి ఎంఎల్ఎ రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాయలంలో మీడియాతో మాట్లాడారు కూటమి ప్రభుత్వాన్ని ఎవరన్నా ప్రశ్నించిన , గొంతెత్తి మాట్లాడిన అక్రమ కేసులు పెట్టి వైస్సార్సీపీ నాయకులను జైలు పాలు చేస్తున్నారన్నారు. .కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం రోజులు గడుస్తున్న రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేసులు , అక్రమ అరెస్టులు తప్ప అభివృద్ధి లేదన్నారు.

కూలి డబ్బులు చెల్లించరూ..

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న 200 మంది కూలీలకు ఎనిమిది వారాలుగా కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణం చేసినా ఫలితం లేదని గుడ్లూరు మండలం రైతు సంఘం అధ్యక్షులు డ్రామా కష్ణయ్య పేర్కొన్నారు.గుడ్లూరులోని పెద్ద చెరువు, చిన్న చెరువు పూడిక తీత పనులు ఏప్రిల్ నెల నుంచి సుమారు 200 మందికి పైగా కూలీలు పనిచేస్తున్నారు. వారు వారం కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం వల్ల కూలీ డబ్బులు రాకుండా ఆగిపోయాయని దామా కష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కూలీలందరికీ కూలి డబ్బులు ఇప్పించాలని లేని పక్షంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఆందోళన చేపడుతామని రైతు సంఘం నాయకులు దామ కష్ణయ్య అధికారులను హెచ్చరించారు.

'పి4'లో భాగస్వామ్యం అభినందనీయం

ప్రజాశక్తి -నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం విజన్ - 2047 కార్యక్రమంలో భాగంగా పేదల సాధికారత కోసం రూపొందించిన పి4 కార్యక్రమంలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావడం అభి నందనీయమని కమిషనర్ వై.ఓ నందన్ అభినందించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో వివిధ కార్పొరేట్ సంస్థలకు చెందిన ప్రతినిధులు కమిషనర్ ను బుధవారం కలుసుకున్నారు. సిటీ ప్లానర్ హిమ బిందు పాల్గొన్నారు. కమిషనర్ ను కలిసిన వారిలో ఎస్.ఇ.ఐ.ఎల్ కంపెనీ ప్రతినిధి కామేశ్వరరావు, సింహపురి ఎస్టేట్ డెవలపర్స్ ప్రతినిధి చెన్నారెడ్డి, రిలయన్స్ జియో కంపెనీ ప్రతినిధి విష్ణు పాల్గొన్నారు.

కార్పొరేట్ కంపెనీలకు కేంద్రం దాసోహం : సిఐటియు

ప్రజాశక్తి -నెల్లూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్ విమర్శించారు.నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఇందుకూరుపేట ఆటో యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి వి వి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని జూలై 9వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె సురేష్ పాల్గొని మాట్లాడుతూ రానున్న కాలం మహాసభలకు సంబంధించినటువంటి సమయం కాబట్టి ఆటో కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేసే దాంట్లో భాగంగా అన్ని స్టాండ్ కమిటీలు మండల పట్టణ కమిటీ మహాసభలు జరపాలని అదేవిధంగా జిల్లా మహాసభకు జిల్లాలో ఉండే కార్మిక వర్గం అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా జరిగే ఆటో కార్మిక సంఘం జిల్లా మహాసభలను, జూలై 12 13 తేదీలలో ఒంగోలులో జరుగు ఆటో ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న ఆటో కార్మికులపై ప్రభుత్వం ఫైనాన్స్ ల యొక్క దాడులు ఎక్కువయ్యాయని వీటిల్ని నిరోధించాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న నాయకులు

నూతన కమిటీ ఎన్నిక

నూతన కమిటీ 9 మందితో ఏర్పడింది. అధ్యక్ష కార్యదర్శులుగా వాసు దయాసాగర్ ట్రెజరర్ గా మనోహర్ గౌరవాధ్యక్షుడుగా ఎస్కే చాన్ బాషా ల ను కమిటీ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో నరసింహ శీనయ్య,, లోకేష్,, మా భాష, ఫయాజ్, వెంకయ్య, పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

మాట్లాడుతున్న నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

తెలుగు ప్రజల గుండెల్లో ఎన్‌టిఆర్ స్థానం పదిలంగా నిలిచి ఉంటుందని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు.బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ చలనచిత్ర నటుడు, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకకు ముఖ్యఅతిథులుగా నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు తదితరులు హాజరయ్యారు. తొలుత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిన మహానాయకుడు ఎన్‌టిఆర్ అని అన్నారు.కలెక్టర్ ఆనంద్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జేసీ కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని విద్యుత్తు భవన్‌లో ఎస్‌ఈ వి.విజయన్ ఆధ్వర్యంలో, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆధ్వర్యంలో, కార్పోరేషన్ కార్యాలయంలో కమిషనర్ నందర్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

ప్రజాశక్తి-కందుకూరుపట్టణంలో నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు, నాయకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. టపాసులు, భాణాసంచా కాల్చుతూ భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహ కమిటీ కన్వీనర్, మాజీ కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భారీగా తరలివచ్చిన ప్రజలకు, కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్,గుర్రం మాల్యాద్రి, గుండవరపు నరసింహారావు, పచ్చిశెట్టి వరదరాజా,పొడపాటి సుధాకర్,చిలకపాటి మధుబాబు, గోచిపాతుల మోషే, నాదెళ్ల వెంకట రమణయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, మహర్షి శ్రీను, గొంది నరసింహారావు, రూబీ, జియా, పొన్నగంటి వెంకట్రావు, మొదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, చక్క కేశవరావు, చీదెళ్ళ వేణు ,పోకూరి రాంబాబు, మేడ మల్లికార్జున, వెంకట కష్ణ, మోసంగి ప్రసాద్, మంగపాటి శ్రీను, కోట కిషోర్, కంకణాల వెంకటేశ్వర్లు,మధిర మధు, కల్లూరి వెంకటేశ్వర్లు, బెల్లం వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, పొన్నగంటి వెంకటరావు, ఒరుగంటి రామ్మూర్తి, షేక్ మూస, పాలేటి కోటేశ్వంరావు, వలేటి వెంకటేశ్వర్లు ద్రాక్షాయిని ఉన్నారు.

కందుకూరులో..

మున్సిపల్ కార్యాలయంలో..

ఎన్‌టిఆర్ జయంతిని ప్రతి సంవత్సరము అధికారికంగా వేడుకగా .జరపాలని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఆ మేరకు కందుకూరు పురపాలకసంఘ కార్యాలయంలో బుధవారం నందమూరి తారక రామారావు జయంతిని మునిసిపల్ కమిషనర్ అనూష, సిబ్బంది కలిసి జయంతి వేడుక నిర్వహించారు.ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు.

పందలపాడులో.. ఎన్‌టిఆర్ 102వ జయంతి సందర్భంగా కందుకూరు మండలం పందలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మాట్లాడారు. గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి , రేషన్ షాపు డీలర్ కంజుల రామచంద్రారెడ్డి , కంజుల కష్టారెడ్డి , చేవూరి ఏసు , వర్ల జోసఫ్ కిషోర్ , వర్ల పేతురు , గోచిపాతల దావీదు , సుబ్బారెడ్డి , సుధాకర్ రెడ్డి , వెంకటేశ్వర రెడ్డి , తలారి రవీంద్ర , బూర్సు నాగరాజు , వర్ల యాకోబు , కంజుల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

మహానాడులో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : కడపలో రెండో రోజు బుధవారం మహానాడు వేడుకల్లో టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఇతర శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. రెండో రోజు కందుకూరు నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఇంటూరి ఆధ్వర్యంలో మహానాడుకి తరలివెల్లి పాల్గోన్నారు.

ఐసిడిఎస్ కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : పుట్టిన ప్రతి బిడ్డ యొక్క ఖచ్చితమైన ఎత్తు బరువు నమోదు చేయాలని, తక్కువ ఉండే వారికి సరైన పోషణ, వైద్య సేవలు అందించటానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. బుధవారం ఐ సి డి యస్ కార్యక్రమాలపై సి డి పి ఒ, సూపర్ వైజర్ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల తనిఖీ సమయంలో పిల్లల శారీరక వద్ధి పర్యవేక్షణ చేయాలన్నారు. ఐసిడిఎస్ పిడి సువర్ణ, సిడిపిఓలు ఉన్నారు.

బడిలో చేర్పించిన బాల యాచకులు తిరిగి యాచక వత్తిలో కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ ఓ ఆనంద్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమగ్ర శిశు సంరక్షణ పథకం అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు

రక్తదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు

ఒంగోలులోని కిమ్స్ ఆస్పత్రిలో ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అరుదు గ్రూపు అయిన ఎ+విఇ రక్తం అవసరం అయ్యి ఆ రక్తం దొరకక గత కొన్ని రోజుల నుండి ఆపరేషన్ వాయిదా పడుతూ వస్తూ ఉన్నవిషయం తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు అయిన కందుకూరు పట్టణం ఐ.యస్ రావు నగర్ కి చెందిన మిరియాల వెంకట నరేష్ బాబు, సాయి క్రిష్ణ నగర్ కి చెందిన కంపరాజు అచ్యుత రామరాజు వెంటనే స్పందించి కందుకూరు నుండి ఒంగోలు వెళ్ళి రక్తదానం చేశారు. చాలా అరుదు రక్త గ్రూపు కలిగి ఉన్న మిరియాల వెంకట నరేష్ బాబు, కంపరాజు అచ్యుత రామరాజు లు గతంలో కూడా అనేక సార్లు తమ అరుదైన రక్తం ను దానం చేసి ఆపదలో ఉన్న చాలా మంది పేషెంట్ల ప్రాణాలు కాపాడారు. సరైన సమయానికి వచ్చి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన నరేష్ బాబు, రామరాజులకు పేషెంట్ తరపు బంధువులు కతజ్ఞతలుతెలిపారు. సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ వెంకట నరేష్,రామరాజులు ఆపద సమయంలో వెంటనే స్పందించి ఒంగోలు వెళ్లి రక్తదానం చేయటం అభినందనీయమన్నారు.



దుకాణాలు తొలగించాలి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని మోచర్ల వద్ద మంగళవారం ఇద్దరు దుర్మరణం చెందారు. నడిరోడ్డుపై మామిడి పండ్ల దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామస్తులు మేతకు పశువులను తోలుకు వెళ్లే సమయంలో అటువైపుగా వెళ్తున్నప్పుడు దుకాణదారులు మామిడి దుకాణాలకు దూరంగా పశువులను తరమడం వల్ల పశువులు బెదిరి హైవే రోడ్డుపైకి వెళ్తున్నాయని, ఆక్రమంలో పశువులతోపాటు ప్రజలు కూడా రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి హైవే మార్జిన్‌లో మామిడి దుకాణాలను తొలగించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వారు కోరుతున్నారు.

మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - లింగసముద్రం : కడపలో జరుగుతున్న టిడిపి మహానాడు రెండో రోజు కార్యక్రమానికి మండల కేంద్రమైన లింగసముద్రం నుంచి టిడిపి నాయ కులు తరలి వెళ్లారు. బుధవారం ఉదయం కారులో నాయకులు కార్యకర్తలు మహా నాడుకు వెళ్లారు. టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి,బింకం శేషయ్య, పూరిమిట్ల గురునాథం, గనకనపల్లి బాల నారాయణ, కిలారి రమణయ్య,షేక్ పరేష్,ఎలిపాటి పుల్లయ్య, బొజ్జా శ్రీను,అర్ధాకుల చిన్న సత్యం,ఎమ్. బాలకోటయ్య, తదితరులు మహానాడుకు వెళ్ళిన వారిలో ఉన్నారు.

లింగసముద్రంలో..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : కడపలో జరుగుతున్న టిడిపి మహానాడుకు మండల నుంచి టిడిపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు మాదాల చిన్నా మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహి స్తున్న మహానాడు కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ తో పాటు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేలా తీర్మానం చేసినట్లు చెప్పారు. మహానాడుకు రాష్ట్ర నలు మూలల నుండి విచ్చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని వసతులను కడప మహానాడు ప్రాంగణంలో కల్పించినట్లు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల టిడిపి యువ నాయకులు కాకుమాని హర్ష, నాయకులు సోమినేని తిరుమలరావు, ఘటననేని లక్ష్మీనరసింహం, న్యాయవాది ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ నరసింహారావు, డేగా మాలకొండయ్య పాల్గొన్నారు.

మహిళల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వెంగళరావు నగర్ యు.హెచ్.సి, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి.ఎం.పి అసోసియేషన్) ఆధ్వర్యంలో వెంగళరావునగర్ యు.హెచ్.సి సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్.పి.రీనా భారతి మాట్లాడారు. జిల్లా పిహెచ్‌పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీ.హెచ్.పీ నాయ కులు శాఖవరపు వేణుగోపాల్, షేక్ సత్తార్, గోరంట్ల శేషయ్య, ఆశా వాలంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉన్నారు.

పలుచోట్ల సమైక్యతా యాత్రలు

రూరల్‌లోని పాతవెల్లంటిలో..

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడుకోవాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండలంలోని పాతవెల్లంటి, కొత్తవెల్లంటి, గొల్లకందుకూరు, మట్టెంపాడు, దొంతాలి గ్రామాలలో సమైక్యత యాత్రను 2వ రోజు నిర్వహించారు. ఈ యాత్రలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పొచిపర్తి జనార్దన్ మాట్లాడుతూ కేంద్రంలోని పాలకులు ఉగ్రవాదాన్ని రూపుమాపుతామని జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి చేసిన వారిని ఇంతవరకు పట్టుకోక పోయారని, దానిపై మనదేశ ప్రజలలో వచ్చిన వ్యతిరేకతను చూసి పాకిస్తాన్‌పై యుద్ధంలో గెలిచినట్లు తిరంగా యాత్రలు చేసి మభ్య పెట్టాలని చూస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ మాట్లాడుతున్నారని, కాబట్టి ప్రజలందరూ సమైక్యంగా ఉండి మతసామరస్యాన్ని సమగ్రతలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండలం కమిటీ సభ్యులు అట్లా అనిల్, పాదర్తి మస్తానయ్య, శ్రీపతి వెంకయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, రాపూరు రమేష్, కొర్ర పాపయ్య, శ్రీపతి దయాకర్, కోటపూడి సుబ్రహ్మణ్యం, శ్రీపతి వెంకటరమణయ్య, సారిపల్లి ఏడుకొండలు, శ్రీపతి వెంకట శేషయ్య, పసల వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో జిల్లా కౌలు రైతుసంఘం ఉపాధ్యక్షులు గంట లక్ష్మీశెట్టి ఆధ్వర్యంలో దేశ సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక దర్గాసెంటర్ నుంచి, నగరఖాన్ సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు. ర్యాలీ అనంతరం లక్ష్మీశెట్టి మాట్లాడుతూ పహల్గామ్ దాడి జరిగిన తరువాత భారతదేశంలో ముస్లింలపై సుమారు 112 దాడులు మత పరమైన విద్వేషాలు చెలరేగాయన్నారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా సిపిఎం అన్ని ప్రాంతాల్లో మత సామ్రాజ్యం దేశ సమగ్రత పరిరక్షణ కోసం సమైక్యతా యాత్ర పేరుతో ర్యాలీ నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మండల రైతుసంఘం నాయకులు దిలియాజ్, సిఐటియు నాయకులు గయాజ్, సిపిఎం నాయకులు అస్లాం, ఆటో నాయ కులు షాన్‌వాజ్, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : సిపిఎం కోవూరు మండల కమిటీ కోవూరు బజార్ సెంటర్ నుండి మైథిలి సెంటర్ మందబయలు సెంటర్ వరకు ప్రజలకు కరపత్రాలు పంచుతూ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శేషయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 22 తేదీన కాశ్మీర్లో ఉగ్రవాది దాడిలో 26మంది పర్యాటకలను కాశ్మీరులో అత్యంత దారుణంగా బలిగొన్నారన్నారు. భారతదేశంలో ప్రతిపక్షాలన్నీ ముక్తకట్టంతో పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయమని కోరగా ప్రధాని నిరాకరించడం బాధాకరమన్నారు. తిరంగా యాత్రల పేరు తోటి దేశ ప్రజలను కేంద్ర ప్రభుత్వం లోసుగులును దాచిపెడుతుందన్నారు. నలుగురు ఉగ్రవాదులను హతమార్చలేని అసమర్థ హోం మంత్రి ఆమిత్‌షా ఉన్నారని వెంటనే రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో గండవరపు బుజ్జియ్య, గుంజి దయాకర్, శ్రీనివాసులు, హరి, అఫ్రోజ్, బాబు, సర్దార్, ఖాన్‌బాషా, సుబ్రమణ్యం, సురేష్, భాస్కర్, ఎస్దాని, సురేంద్ర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

30న సిఐటియు ఆవిర్భావ సదస్సు

ప్రజాశక్తి-ముత్తుకూరు

ఎపి జెన్కో గేటులో 30వ తేదీన సిఐటియు ఆవిర్భావ సదస్సు జరుగుతుందని, ఈ సదస్సును జయప్రదం చెయ్యాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు జిల్లా నాయకులు గడ్డం అంకయ్య, ఎపి జెన్కో ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు స్వర్ణ రమణారావు, అధ్యక్షులు చీకిరి ఆదిశేషయ్య, కార్యదర్శి గోడ భాస్కర్, యూనియన్ నాయకులు కల్తూరి నాగరాజు, చికిరి సునీల్, వాకాటి శేఖర్, రామకృష్ణ, జె.రాజేష్, హరీష్, నక్క నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి మండలం దుబగుంట అటవీ ప్రాంతాల్లో కోడిపందేల స్థావరాలపై బుధవారం కలిగిరి పోలీసులు దాడి చేశారు. ఎస్సై ఉమా శంకర్ వారి సిబ్బందితో కలిసి అక్కడకు వెళ్లి కోడిపందేలు వేస్తున్న నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు కోళ్లు, రూ.2200 నగదును స్వాధీనం చేసుకున్నారు.

సినిమా హాళ్లలో తనిఖీలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : సినిమా హాళ్లలో వసతులపై తహశీల్దార్ అంజలి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో ఉన్న జమీలా మహల్, నాజ్ థియేటర్లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ ఆదేశాల మేరకు సినిమా హాళ్లలో ప్రేక్షకుల మౌలిక సదుపాయాలపై బుధవారం తహశీల్దార్ అంజలి వెంకటేశ్వర్లు ఆయన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సూచనల మేరకు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ ఆదేశాల మేరకు సినిమా థియేటర్లలో తనిఖీలు చేశామన్నారు. మొదటగా జమీలా మహల్ సందర్శించగా ప్రేక్షకులకు అనుకూలంగా మౌలిక వసతులు ఏర్పాట్లపై యాజమాన్యాన్ని అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఆహార పదార్థాల విక్రయంలో క్యాంటీన్‌ను పరిశీలించి ధరలపై ఆరా తీశారు. మరుగుదొడ్ల శుభ్రతపై థియేటర్ పనిచేస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకుని మరుగుదొడ్డి నిత్యం శుభ్రపరచాలని వారికి తెలియజేశారు. అనంతరం నాజ్ థియేటర్ కమెల్లి సినిమా టికెట్లు అధిక ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం ఉందని ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే విక్రయించాలని థియేటర్ యాజమాన్యానికి తెలియజేశారు. కార్ పార్కింగ్, స్కూటర్ పార్కింగ్ రేట్లు అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా థియేటర్లలో పొగ తాగరాదు, మద్యం సేవించరాదు లాంటి హెచ్చరిక పట్టికలు ఉండాలన్నారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే ఆ ప్రమాదానికి సంబంధించిన వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉండే విధంగా యాజమాన్యం చూడాలన్నారు. మరోసారి తనిఖీలు నిర్వహించేందుకు వచ్చినప్పుడు ఎటువంటి పొరపాటు జరగకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలిలోని సినిమా హాల్స్‌లో ఆర్‌డిఒ ఎం.వంశీ కృష్ణ, తహశీల్దారు పి.శ్రావణ్ కుమార్ బుధవారం తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని స్రవంతి, వెంకటేశ్వర, మానస థియేటర్లను ఆయన తనిఖీలు చేశారు. సినిమా హాల్స్‌లో పార్కింగ్, ఫుడ్ స్టాల్స్‌లో అమ్ముతున్న వాటిపై హాల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్ద నుంచి అధిక రేట్లు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

రీసర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం వేగూరు గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు ఆర్‌డిఒ నాగ సంతోష్ అనూష అన్నారు. కోవూరు మండలం వేగూరు పంచాయతీలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే ఈ సర్వేలో వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించుకోవాలన్నారు. గత సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలు ఈ సర్వే ద్వారా పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. వేగూరు రీసర్వే కార్యక్రమంలో కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా చొరవ చూపారన్నారు. తహశీల్దార్, రెవెన్యూ సర్వే సిబ్బంది శ్రద్ధతో ఈ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నారని, రైతులు దానిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె సర్వే బృందానికి పలు సూచనలు చేశారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే సత్య నారాయణ రెడ్డి, తహశీల్దార్ నిర్మలానందబాబా, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మధుసూదనరావు, సర్వేయర్ రమేష్ గౌడ్, వీఆర్‌ఒలు, సర్వేయర్లు ఉన్నారు.

మద్యం షాపును తరలించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక బస్టాండ్ సెంటర్లోని ప్రభుత్వ షాప్‌ను ఆ ప్రదేశం నుండి మార్చాలని మండల సిపిఎం కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీశెట్టి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ వెలసి ఉన్న ఎఎస్‌పేట (రహమతాబాద్) గ్రామంలో ఉత్తరపు బస్టాండ్ సెంటర్లో మద్యం షాపు నిర్వహించడం వల్ల, అక్కడ మద్యం సేవించడానికి అనువైన ప్రదేశాన్ని వారికి కావాల్సిన తినుబండారాలను సైతం అందుబాటులో ఉంచి షాపులను ఏర్పాటు చేయడం వల్ల, మద్యపాన ప్రియులు అక్కడే మద్యం సేవించి బస్టాండ్‌లోని విద్యార్థినీ తాగి నానా హైరానా చేస్తూ, అక్కడే ఉన్నటువంటి పడిపోతూ ఉండే దృశ్యాలు నిరంతరం చూస్తూ ప్రయాణికులు చూడాల్సి వస్తోంది. మద్యం షాపు, నెల్లూరు, ఆత్మకూరు తదితర ప్రాంతాలకు వెళ్ళాల్సిన బస్సులు నిలిచే ప్రదేశం ఒకటే కావడం వల్ల అక్కడ మహిళలు బస్సుల కోసం వేచి ఉండే సమయంలో మద్యపాన ప్రియులు మాట్లాడే భాష వారి చేష్టలతో మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవక తప్పడం లేదు. కావున ఈ విషయాన్ని ఉన్నతాధికారులు ఆ షాపును వేరే ప్రదేశానికి మార్చడం లేక బస్సులు నిలిపే దానిని వేరొక ప్రదేశాన్ని ఎంచుకోవడం లాంటివి చేయాలని అక్కడ ఉండే షాపు యజమానులు, నాయకులు, యువకులు, దర్గా వచ్చే భక్తులు కోరుతున్నారని తెలిపారు.

యోగాపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కోవూరు : యోగాపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేలా సచివాలయ ఉద్యోగులు గ్రామ రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి, తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి అధికారులు సచివాలయ ఉద్యోగులు, సిబ్బందికి యోగాపై యోగా గురువు, న్యాయవాది సలీమ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను సచివాలయ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామాల్లోని ప్రజలకు శిక్షణ ఇచ్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరినీ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు సలీమ్ పలు ఆసనాలపై అవగాహన కల్పించారు.

30న బ్రహ్మోత్సవాలపై సమీక్ష

ప్రజాశక్తి-దుత్తలూరు : శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 15 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనుండటంతో ఏర్పాట్లపై 30న అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఉషశ్రీ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ మండలంలోని వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. అలాగే ఉత్సవాల సందర్భంగా తాత్కాలిక దుకాణాల వేలం పాటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలని ఆమె కోరారు.

యోగాంధ్రను విజయవంతం చేయండి..

ప్రజాశక్తి-ఉదయగిరి : యోగాంధ్రను విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక శ్రీ శక్తి భవనంలో జూన్ 21న జరగబోయే యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర మండల కమిటీ సభ్యులైన మండల అభివృద్ధి అధికారులు అప్పాజీ, తహశీల్దార్ ఎం.సుభద్ర, ఎస్ఐ ఇంద్రసేన రెడ్డి, మెడికల్ ఆఫీసర్ శిరీషల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ మానసిక ఆరోగ్యం ఒత్తిడి తగ్గించేందుకు శారీరక మానసిక వికాసం పొందడంలో యోగా చాలా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మానవ ఉద్వేగాలు నియంత్రించడంలో వ్యక్తి సమగ్ర పరిపక్వత, సమగ్ర మూర్తిమత్వ సాధనలో యోగా చాలా కీలక పాత్ర వహిస్తుందని తెలిపారు. జూన్ 10వ తేదీన ఉదయగిరిలో జరగబోయే యోగా కార్యక్రమానికి ఉపాధ్యాయులు ప్రతిఒక్కరూ ప్రజలలో అవగాహన కల్పించి అందరూ యోగాంధ్రలో భాగస్వాములు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

నేటి నుంచి 'వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్'

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం వారు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పిలుపు మేరకు మే 29 నుండి జూన్ 12 వరకు జిల్లా వ్యాప్తంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వివిధ పంటలలో ఖరీఫ్ సాగుకు కావాల్సిన తగు సూచనలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఇతర సంబంధిత విషయాలపై మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతుల సందేహాలను నివృత్తి చేస్తారన్నారు. రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ముస్తాపురం, నరసాపురం గ్రామాల ప్రజలు రైతులు ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుంచి ఈ గ్రామాల విద్యుత్‌లో ఓల్టేజీ సమస్య గురించి బుధవారం ఆత్మకూరు పట్టణంలో ఉన్న విద్యుత్ డివిజనల్ కార్యాలయాన్ని ముట్టడించారు. విద్యుత్ అధికారులు ప్రజలను విద్యుత్ లోడ్ పెంచుకోవాలని అందుకు తగినట్లుగా ఫీజులు చెల్లించాలని పదేపదే మైకుల ద్వారా ప్రకటన ద్వారా తెలియపరిచారు. అందుకు తగినట్లుగా ప్రజలు ఒక కెవికి ఒక వెయ్యి రూపాయలు చొప్పున ఫీజులు చెల్లించినప్పటికీ లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం చేయలేదని, దానివల్ల ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు మోటార్లు తిరగడం లేదన్నారు. ఈ విషయంపై అనేక పర్యాయాలు విద్యుత్ అధికారులతో చర్చించినప్పటికీ ఆ సమస్య పరిష్కారం చేయకుండా అలాగే ఉన్న పరిస్థితుల్లో ఎపి రైతు సంఘం నాయకులను కోరగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణప్రసాద్ ప్రజలతో కలిసి విద్యుత్ అధికారులతో సంప్రదింపులు జరిపారు. విద్యుత్ పరికరాలు అందడం లేదని ఒక వారం రోజుల లోపు ఈ గ్రామాల సమస్యను పరిష్కారం చేస్తానని ఏఈ హామీ ఇచ్చారు. ప్రజలకు గ్రామాలలో విద్యుత్ సౌకర్యాలను పునరుద్ధరించేందుకు విద్యుత్ పరికరాలు స్తంభాలు తీగలు లేవని చెప్పే అధికారులు అనధికారలే అవుట్‌లలో లక్షలాది రూపాయల విద్యుత్ పరికరాలను ఎలా ఏర్పాటు చేస్తున్నారని ఈ విషయాలన్నీ ప్రజలకు తెలుసని పది రోజుల లోపు తమ సమస్య తీర్చకపోతే విద్యుత్ కార్యాలయాన్ని గ్రామ మొత్తం ప్రజలతో ధర్నా నిర్వహిస్తామని వచ్చిన ప్రజలు అధికారులను హెచ్చరించారు.

పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

కథలు రాయడంపై శిక్షణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కథలు అంతర్గత శక్తులను వెలికి తీసే, భావోద్వేగాలను అదుపులో ఉంచుకునే సృజన దీపికలను సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం విద్యార్థులకు కథలు రాయడంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే కథలు చెప్పడం, చదివించడం వల్ల విలువలు, క్రమశిక్షణ, సజన అలవడతాయన్నారు. కథ ఎలా మొదలు పెట్టాలి.. ఎలా రాయాలి.. ఎలా ముగించాలి.. అనే విషయాలపై శిక్షణ ఇచ్చారు. కథలు చక్కగా హావభావాలతో చెప్పిన పిల్లలను అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.మంజులత, యోగా గురువు జ్యోతి రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు తాటికొండ మోహన్ విద్యార్థులున్నారు.

పలుచోట్ల విజయకుమార్ వర్ధంతి



ఉదయగిరిలో నివాళులర్పిస్తున్న జెవివి సభ్యులు

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక వేణు నర్సింగ్ హోమ్ ఆవరణలో ఉదయగిరి జిల్లా సాధన కమిటీ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ విజయకుమార్ పదవ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ కె.వేణుగోపాల్ నిర్వహించడంతో పలువురు వక్తలు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు సారా వ్యతిరేక ఉద్యమ నాయకులు అక్షరాస్యత ఉద్యమ నిర్వహకులు నెల్లూరు హాస్పటల్ వ్యవస్థాపకులైన డాక్టర్ విజయకుమార్ అని కొనియాడారు. ఆయన చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలు మరువలేని ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. డాక్టర్ విజయ్ కుమార్ స్మారకంగా ఉదయగిరిలో భవిష్యత్తులో అనేక కార్యక్రమాలను చేపడతామని తెలియజేశారు. మొదటిగా డాక్టర్ విజయకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గౌస్ బాషా, మండల అధ్యక్షులు గాజుల మున్న, కార్యదర్శి మహమ్మద్ అలీ, గౌరవ అధ్యక్షులు జిసి ఓబులరెడ్డి, దావూద్ ఖాజావలీ, సీనియర్ నాయకులు జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ విజయ్ కుమార్ పదవ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పోలయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వైద్య రంగంలో ప్రవేశం మొదలుకొని పేదలకు ఉచితంగా సేవలు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సారా ఉద్యమాన్ని చేపట్టి పాదయాత్రను కూడా చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. అందుకు సంబంధించి మర్రిపాడుతో ఆయనకు ప్రత్యేకమైన సంబంధం ఉందన్నారు. సారా ఉద్యమంలో భాగంగా మండలంలో పాదయాత్ర చేశారన్నారు. అటువంటి వ్యక్తి ప్రస్తుతం లేకపోవడం బాధాకరమన్నారు. పేద ప్రజలకు అవగాహనను కల్పించేందుకు జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులుగా ఉండి పలు కార్యక్రమాలను చేపట్టారన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి రసూల్ బాబు, ఉపాధ్యక్షులు కె.వేణుగోపాల్, కె.శ్రీనివాసులు, గంగవరపు శ్రీనివాసులు నాయుడు, బత్తల రత్నయ్య, జెవివి సభ్యులు పాల్గొన్నారు.

జామాయిల్ తోటలో పరిశీలిస్తున్న అధికారులు

శ్రీనుపై చర్యలు తీసుకోవాలి : సిఐడి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని తిరుమలాపురంలోని సర్వేనెంబర్ 139, 140, 145 గల అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ చెట్లను అక్రమంగా నరికించిన ఇత్తడి శ్రీనుపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డికి సిఐడి సిఐ రాజేష్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బుధవారం సిఐడి బృందం అగ్రిగోల్డ్ భూములలో జామాయిల్ చెట్లు నరికిన ప్రాంతాన్ని రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం కూలీల సమాచారం మేరకు నేలటూరు ఎస్‌సి కాలనీకి చెందిన ఇత్తడి శ్రీనుపై చర్యలు తీసుకోని ఆ భూములను అక్రమార్కుల నుండి కాపాడాలని ఫిర్యాదు చేశారు. అక్రమ జామాయిల్ కర్రతో ఉన్న మూడు లారీలను అదుపులోకి తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి కేసును నమోదు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐడి ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు రాజశేఖర్, మధు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల జీతాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కావలి

పట్టణంలో డైలీ పారిశుధ్య కార్మికులుగా పనులు చేస్తున్న వారికి 4 నెలలు జీతాలు ఇవ్వాలని, బుధవారం సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ పట్టణంలో డైలీ కార్మికులుగా పనులు చేస్తున్న వారికి నాలుగు నెలల జీతాలు ఇవ్వలేదన్నారు. దాని వల్ల వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. వీరందరూ నిరుపేదలని తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేస్తున్నారని తెలిపారు. వీరు కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేశారన్నారు. వీరికి జీతాలు కూడా పెంచడం లేదని, పనికి తగిన జీతాలు ఇవ్వడం లేదని, తక్కువ జీతాలు ఇచ్చి, ఎక్కువ పనులు చేయించడం ఇది ఎక్కడి న్యాయమని మున్సిపల్ అధికారులు పనులు చేయించుకోవడం తప్ప వారికి జీతాలు పెంచే ఆలోచన చేయడం లేదన్నారు. మరితక్కువ జీతాలు ఇచ్చి, పని ఎక్కువ చేయించడం ఇది చాలా అన్యాయమన్నారు. అంతేకాకుండా కరోనా కష్ట కాలంలో పనులు చేసిన వారిని ఆప్కాస్‌లో చేర్చడం లేదని, 60 సంవత్సరాల వయస్సు పేరుతో తొలగించిన కార్మికుల కుటుంబాలలో ఒకరిని పనుల్లో పెట్టుకోవాల్సి ఉన్నా.. అలా జరగడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిటైర్డ్ అయిన వారి కుటుంబాలలో ఒకరిని పనుల్లో పెట్టుకోవాలన్నారు. డైలీ కార్మికులకు నాలుగు నెలలు జీతాలతో పాటు, ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, బాబు, కార్మికులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

యోగా సాధనతో ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సంపూర్ణ రోగ్యానికి యోగా సాధన చక్కని మార్గమని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిబ్బందితో కలసి యోగాంధ్ర కార్యక్రమంలో భాగం మాస్టర్ ట్రైనర్స్ షరీఫ్, అనిల్ ఆధ్వర్యంలో బుధవారం యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరీ జీవన విధానంలో యోగసనాలు ఒక భాగం కావాలని, ఆరోగ్యంగా జీవించేందుకు యోగాసనాలను ఆచరించాలన్నారు. జూన్ 21వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పురప్రజలు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

కూటమి రాజకీయాలను అడ్డుకుంటాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నాయకులను ఇబ్బందులు పెట్టే విధంగా పాలన సాగిస్తున్నారని, వైసిపిలో అందరం ఐకమత్యంగా ఉండి కూటమి దుష్ట రాజకీయాలను అడ్డుకుంటామని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు నగర వైసిపి ఇన్‌ఛార్జి ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలతో నెల్లూరు డైకాస్ రోడ్డులోని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో బుధవారం కాకాణి కుటుంబసభ్యులను కలిశారు. ఈ సందర్భంగా కాకాణి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయాలని ప్రశ్నించిన నాయకులను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ కేసులు పెడుతూ రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారని, అయితే వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో మేమంతా ఐకమత్యంగా ఉండి వాటిని ధీటుగా ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు సాగిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ కేసులో మాజీ మంత్రి కాకాణిని అరెస్ట్ చేయడం జరిగిందని, ప్రజల పక్షాన నిలిచే అలాంటి వ్యక్తి ఇలాంటి కేసులకు భయపడరని, తామంతా అండగా ఉన్నామన్నారు. కాకాణికి న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం జరుగుతుందని, ఆయనపై వేసిన అక్రమ కేసుల నుండి తప్పకుండా బయటకు వస్తారన్నారు. వైసిపి నాయకులు ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలంతా గమనిస్తున్నారని, మా వెంట నడిచేందుకు వారంతా సిద్ధంగా ఉన్నారని, ఎవరైనా అధైర్యపడవద్దని, ప్రతి ఒక్కరికి తోడుగా మేమంతా నిలుస్తామని విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థినికి మేకపాటి అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన చేజర్ల మండలం గొల్లపల్లి వైసిపి నాయకులు ఉడతా చిన్న రత్నయ్య కుమార్తె ఉడతా అనూషను మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అభినందించారు. ఇటీవల విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో చేజర్లలోని లుంబిని విద్యాలయంలో చదువుతున్న ఉడతా అనూష 594 మార్కులు సాధించారు. దాంతో నెల్లూరులోని మేకపాటి నివాసంలో బుధవారం విద్యార్థినిని మాజీ ఎంఎల్ఎ మేకపాటి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో అత్యుత్తమ స్థాయికి చేరేందుకు విద్య ఒక్కటే మార్గమని, కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆ విద్యార్థినిని ప్రోత్సహించారు. ఆయనవెంట నియోజకవర్గ వైసిపి నాయకులు ఉన్నారు.

పలుచోట్ల ఎన్‌టిఆర్ జయంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : టిడిపి వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఎఎంసి చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు, నారాయణ, ముప్పాళ్ల వెంకట్ చౌదరి, పొంగూరు కండ్రికలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు యువ నాయకులు వెంకటేశ్వర్లు, పొంగూరులో ఉపసర్పంచ్ ఏలూరు శివ ప్రసాద్, రామచంద్రయ్య, తిక్కవరం, నందవరం, నాగినేనిగుంట, పలు గ్రామాలలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేసి ఘన నివాళులర్పించారు. మర్రిపాడు ఉపసర్పంచ్ చెన్నపనాయుడు, మహబూబ్ సాహెబ్, పుల్లయ్య నాయుడు, శాఖపురం సురేష్, గుమ్మా రవీంద్ర రెడ్డి, సింగనపల్లి మాజీ సర్పంచ్ రంతూ, నరేష్, చెన్న కృష్ణారెడ్డి, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : చలనచిత్ర నటుడిగా, ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన నందమూరి తారకరామారావు చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు పేర్కొన్నారు. ఆత్మకూరులోని ఎంవిఐ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు 102 జయంతి వేడుకలను నిర్వహించారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో ఎన్‌టిఆర్ 102వ జయంతి వేడుకలను స్థానిక ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనల మేరకు టిడిపి శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పోట్లూరు శ్రీనివాసులు, యేగూరి చంద్రశేఖర్, అమరా వేదగిరి సుబ్బా రాయుడు గుప్తా, పులిమి రామిరెడ్డి, దావులూరు దేవకుమార్, అర్షద్ బేగం, అభిసాగర్, హాజరత్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు పాత బస్టాండ్ సెంటర్లోని తెలుగుదేశం పార్టీ జెండా వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేకును కట్ చేసి అందరికి పంచి పెట్టినారు. ఈ జయంతి వేడుకలను మండల కన్వీనర్ రఘునాథ్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మాజీ మండల కరీంనగర్ నర్సారెడ్డి, మాజీ మండల్ కరీంనగర్ ఎన్ రామచంద్రారెడ్డి, వి సుబ్బారెడ్డి, ఎం శ్రీనివాసులు నాయుడు, జి రామచంద్రారెడ్డి, జీ కృష్ణారెడ్డి, పి మాల్యాద్రి, శ్రీనివాసులు రెడ్డి, పెరుమాళ్లను తిరుపతయ్య, డాల్డా కృష్ణారెడ్డి, రమణారెడ్డి, కొన్న శ్రీనివాసరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా బుధవారం గవర్నమెంట్ పాలిటెక్నిక్, కావలి ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీలకుమార్ ప్రియ ముఖ్య అతిథిగా హాజరై, ఆయన జీవితం, సేవలపై ప్రసంగించారు.

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా బుధవారం కావలి ప్రజా వైద్యశాల డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర నాయుడు, కావలి పట్టణ టిడిపి మొదటి అధ్యక్షులు, మాజీమునిసిపల్ కౌన్సిలర్, సీనియర్ టిడిపి నాయుకులు షేక్.మస్తాన్ మాట్లాడారు. సీనియర్ జర్నలిస్టు జయ ప్రతాప్ రెడ్డి, విశ్రాంత హాస్టల్ వార్డెన్ షేక్ భాషా, పి.ఆర్.ఒ. ఆనంద్, రవి, సాయి, ఉదయకుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం 11గంటలకు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి ప్రసంగించారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి, స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి పుష్పాంజలి ఘటించారు.

ప్రజాశక్తి-కావలి : ఎన్‌టిఆర్ జయంతి అంటే తెలుగు జాతికి పండగ రోజుఅని ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. టిడిపి ఆధ్వర్యంలో కడపలో కన్నుల పండుగగా జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకొని కోవూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇంతామల్లారెడ్డి, నాటకరాణి వెంకట్, మొలకల శ్రీధర్ రెడ్డి, సాయిరెడ్డి, సాయి జయంత్ రెడ్డి, పాలూరు వెంకటేశ్వర్లు, బెల్లంకొండ విజయ్, లోకేష్, బెల్లంకొండ గోవిందు, గురు మహేష్, హరి చంద్ర రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా బుధవారం చిత్రపటానికి మండల పరిషత్ కార్యాలయంలో పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ సురేష్, టైపిస్ట్ సురేష్ ఉన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి ఒక చిత్ర పరిశ్రమలోనే కాకుండా నటనతో కూడిన రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఏకైక నాయకుడిగా ఎన్‌టిఆర్ అని టిడిపి మండల మాజీ కన్వీనర్ హనుమంతు నాయుడు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాలకొండయ్య సుబ్బరాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలో దివ్యాంగులపాలిటీ దైవం నందమూరి తారక రామారావు అని టిడిపి దివ్యాంగుల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు, వికలాంగుల కాలనీ ప్రెసిడెంట్ మండవ వెంకట్రావు పేర్కొన్నారు. బుధవారం ఎన్.టి.ఆర్. జయంతి సందర్భంగా మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డు మీద తహశీల్దారు కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహం వద్దకు వచ్చి నివాళులర్పించారు.